

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## నూతన సంవత్సర వేడుకలతో కిటకిటలాడిన కొండబిట్రగుంట



**బిట్రగుంట, జనవరి 1 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి చందనాలంకరణ, పూలంగిసేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో అరవ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**కోవూరు, సెప్టెంబర్2 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సోమవారం రావడంతో కోవూరులోని అన్ని ప్రధాన దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. కోవూరులోని పార్వతీ సమేత మల్లిఖార్జునస్వామి ఆలయం, వరసిద్ది ఆలయం , కోదండరామస్వామి ఆలయం, షిర్డి సాయిబాబా ఆలయాల్లో నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రాత:కాలమునే స్వామి వార్లకు అభిషేక పూజలను ప్రధాన అర్చకులు ఘనంగా చేపట్టారు. స్థానిక వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పోలుదాసు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, తదితరులు ఉన్నారు.

**చందనాలంకారంలో గ్రామదేవత:**

కోవూరులో వెలసియున్న గ్రామదేవత నాగవరప్పమ్మ సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా చందన అలంకారంలో భక్తులకు దర్శనిమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాల్ని ఘనంగా చేపట్టారు. ఈకార్యక్రమంలోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదాని కృష్ణపట్నం పోర్టులో డిజిటల్ లైబ్రరీ ప్రారంభం



**ముత్తుకూరు, జనవరి1, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టులో సోమరవారం అడ్మిన్ బిల్డిండ్‌లో డిజిటల్ లైబ్రరీ, వెస్ట్ గేట్ వద్ద డిజిటల్ పేమెంట్ యంత్రాలను డ్రైవర్లకు భద్రత సేఫ్టీపై అవగాహన కార్యాలయాలను ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఈఓ జి.జె రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులందరూ అవసరమైన సమాచార సేకరణతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఈ డిజిటల్ లైబ్రరీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. నేటి ఆధునిక ప్రపంచంలో విజ్ఞాన సేకరణకు డిజిటల్ మార్గం ద్వారా త్వరితగతిన తెలుసుకోవడంలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే కృష్ణపట్నం పోర్టులో సౌత్‌పోర్టు వద్ద బ్రిడ్జిని సీఈఓ ప్రారంభించడం జరిగింది. దీంతో రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండి బ్రిడ్జి నిర్మాణం వలన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోర్టు వెస్ట్ గేట్ వద్ద వాహనాల రాకపోకలకు సంబంధించి క్యాష్‌లెస్ పేమెంట్, డిజిటల్ పేమెంట్ చేసే విధంగా యూపీఐ మిషన్స్‌ను సీఈవో జీజెరావు ప్రారంభించారు. అలాగే వెస్ట్ గేట్ వద్ద ట్రక్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయం వద్ద మొక్కలు నాటి పర్యావరణ భద్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ ఆర్యక్రమంలో సిఓఓ సంజయ్‌కొత్త, రాజన్‌బాబు, అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, కార్పొరేట్ ఆఫైర్స్ హెడ్ వేణుగోపాల్, ఫైనాన్స్ హెడ్ గుడివాడ శ్రీకాంత్, మృత్యుంజయ్‌రామ్, ఐటిహెడ్ జయలాల్, సెక్యూరిటీ డిజిఎం మనోహర్‌బాబు, వివిధ విభాగాల హెచ్వోడీలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి నివాసంలో న్యూఇయర్ సందడి



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త- వైద్యం** రూరల్ మండలం అల్లీపురంలోని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో నూతన సంవత్సరం కోలాహాలంగా జరిగాయి. ఆయనని గజమాలతో పోలమాలతో ఘనంగా సత్కరించారు. సోమిరెడ్డికి న్యూఇయర్ విషెస్ చెప్పేందుకు సర్వేపల్లి నియోజకవర్గంతో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోమిరెడ్డి నివాసం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, కొత్త సంవత్సరంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ప్రభుత్వం ఏర్పడి, రాష్ట్రంలో ప్రజలందరికి మంచి రోజులు వస్తాయని తెలియజేశారు.

## కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి1, ప్రభాతవార్త** నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన ఛాంబర్‌లో కలుసుకున్న టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ, హెల్త్ విభాగాలలోని ఉన్నతాధికారులు, టిపిఆర్ఓ మేనేజర్ ఇనాయతుల్లా, పిఆర్ఓ కృష్ణారావు, ఉద్యోగులు, మున్సిపల్ మినిస్టిరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు, అప్కాస్ సిబ్బందిలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాణ్యమైన పరిష్కారాలు అందించండి



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి1, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో అదనపు కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్ధిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను అదనపు కమిషనర్ శర్మద ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. స్పందన అర్జీలను సంబంధిత విభాగాల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం అందించాలని సూచించారు. స్పందన సమస్యలు పునరావృతం కాకుండా అధికారులంతా కృషి చేయాలని అదనపు కమిషనర్ చెప్పారు. స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్యలకు పారదర్శకమైన పరిషారాన్ని సూచించిన గడువులోపు అందించేందుకు అన్ని విభాగాల అధికారులు కృషిచేయాలని అదనపు కమిషనర్ కోరారు. ఈ స్పందన కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారులతో కలిసి కేక్ కట్ చేసిన కేంద్ర మంత్రి దంపతులు



**బిట్రగుంట, జనవరి 1 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామానికి కేంద్ర మత్స్యశాఖ మంత్రి రూపాల పురుషోత్తం సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలలో కేంద్ర మంత్రి రూపాల పురుషోత్తం, సబితాబెన్ రూపాల దంపతులు పాల్గొన్నారు. కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శోభ

ఆంగ్ల నూతన సంవత్సరానికి జిల్లావాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి కేకులు కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం నెల్లూరుతో పాటు పట్టణాలు, గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

ఫోటోలు: నందా మాల్యాద్రి



















## మత్స్యకారుల సంక్షేమానికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం





**బిట్రగుంట, జనవరి 1 ప్రభాతవార్త** దేశంలో మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకాన్ని అమలు చేస్తుందని కేంద్ర మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ మంత్రి రూపాల పురుషోత్తం చెప్పారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ వద్ద సోమవారం సాయంత్రం మత్స్యకారులతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై ఆయన ముచ్చటించారు. పదవ సాగర పరిక్రమ కార్యక్రమంలో భాగంగా దేశంలో వున్న అన్ని సముద్ర తీర ప్రాంతాలలో కేంద్ర మత్స్యశాఖ , పశుసంవర్ధక శాఖ మంత్రి పురోషోత్తం రూపాల పర్యటిస్తూ ప్రత్యేక నౌకాయన షిప్‌లో చెన్నై నుండి సముద్ర మార్గాన ఆయన జువ్వలదిన్నెకు చేరుకున్నారు. ఇప్పటికే కేంద్ర మంత్రి దేశంలో గుజరాత్, గోవా, కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో పర్యటించారు. మన రాష్ట్రంలోని తీర ప్రాంతమైన బోగోలు మండలం జువ్వలదిన్నె హార్బర్‌ని సందర్శించి అక్కడ మత్స్యకారులతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మత్స్యసంపద యోజన పథకం, కిసాన్ క్రెడిట్ రుణాల మంజూరు, మత్స్యకారుల జీవనోపాధికి షిపింగ్ హార్బర్ల నిర్మాణం తదితర కార్యక్రమాలపై వారికి అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదిన్నర సంవత్సర పరిపాలనలో మత్స్యకారుల జీవనోపాధికి పలు పథకాలు అమలు చేశారని వాటి అమలు తీరు ఏ విధంగా వుందని, దాంతో పాటు మత్స్యకారుల యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. చెన్నై నుండి నౌకాయన షిప్‌లో సముద్ర మార్గం నుండి జువ్వలదిన్నెకు చేరుకోగానే ఆయనకు రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి బిజెపి సీనియర్ నేత కందుకూరి వెంకట సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మత్స్యశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, షిప్ రీసెర్చ్ ఆఫీసర్ గుణవంతుపాత్ర, ఫిషరీస్ ఎడి వి.వి.బాబుతో పాటు డివిజనల్ అధికారులు తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం జువ్వలదిన్నె తీర ప్రాంతంలో సుమారు 350 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకుంటున్న షిపింగ్ హార్బర్ గురించి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా దీనిని జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాల్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మెరుగుపర్చారన్నారు. షిపింగ్ హార్బర్ నిర్మాణం, రామాయపట్నం పోర్టు ఏర్పాటు వల్ల కావలి నియోజకవర్గంలో వీటికి అనుబంధంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. అనంతరం కేంద్ర మంత్రి ప్రకాశం జిల్లాకు పర్యటన నిమిత్తం వెళ్లడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు వీడ్కోలు పలికారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపించాలి

**నెల్లూరు అర్బన్, జనవరి1, ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం(స్పందన) అర్జీలను నిర్ధేశించిన గడువులోపు పరిశీలించి అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, జడ్పి సీఈఓ చిరంజీవిలతో కలిసి పాల్గొని, ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్



మాట్లాడుతూ అధికారులు స్పందన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వస్తున్న అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిర్ధిష్ట గడువులోగా అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టి, అర్జీలు పునరావృత్తం కాకుండా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సుస్మిత, హౌసింగ్, మెప్మా పిడిలు నాగరాజు, రవీంద్ర, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జిల్లా విద్యాశాఖాధికారి గంగాభవాని, డిటిడబ్ల్యూఓ పరిమళ, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్య జై శ్రీరాం అక్షింతల శోభాయాత్ర





**మర్రిపాడు ,జనవరి1, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం డిసిపల్లిలో సోమవారం అయోధ్యజైశ్రీరాం అక్షింతల శోభాయాత్ర అత్యంత ఘనంగా జరిగింది. అయోధ్య శ్రీరాం అక్షింతలను స్థానిక రామాలయం , పంచముఖ శక్తి గణపతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిధ్యాలతో అక్షింతలు శోభాయాత్ర డిసిపల్లి రామాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు అత్యంత వైభవంగా జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి బ్రాహ్మణపల్లి నుండి ఆత్మకూరుకు వెళుతుండగా మార్గం మధ్యలో డిసిపల్లిలో ఆగారు. ఈసందర్భంగా శోభాయాత్ర నిర్వాహకులు ఒకరైన ఆత్మకూరు ప్రాంత బ్రాహ్మణసేవా సంఘం యువ నాయకులు చింతలపల్లి మధుసూధన్‌శాస్త్రి వేదమంత్రాలతో దీవించి అయోధ్య జై శ్రీరాం అక్షింతలను అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు , మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రైలు ఢీకొని ఇద్దరు మృతి

**నెల్లూరు క్రైమ్, జనవరి 1, ప్రభాతవార్త :** రెండు వేర్వేరు సంఘటనలో రైలు ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన నెల్లూరులో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక మంగమూరి వారి వీధికి చెందిన కైలాష్ కుమార్(63) నెల్లూరు, పడుగుపాడు స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో మృతి చెందారు. మరో సంఘటనలో నెల్లూరు, వేదాయపాలెం స్టేషన్ల నడుమ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ సోమవారం ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. మృతుడికి సుమారు 55 ఏళ్ల వయసు కలిగి ఉండి నీలం రంగు చొక్కా, తెలుపు నీలం రంగు లుంగీ ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రైల్వే ఎస్సై హరిచంద్ర మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కృష్ణని గజమాలతో సత్కరించిన నాయకులు



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త– వైద్యం :** నూతన సంవత్సరం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణని 25వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ బీసీ సెల్ రూరల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మోటుపల్లి బాలకృష్ణ, 25వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు షేక్ సిద్దయ్య ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి, బొకేలు, గజమాలతో 25వ డివిజన్ బుజబుజ నెల్లూరుకు చెందిన టీడీపీ నేతలు కార్యకర్తలు ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మళ్ళీ సుబ్బారాయుడు, కొత్త చిన్న ఆంజనేయులు, వల్లూరు మహేష్, యద్దల ప్రసాద్, మాతంగి జగదీష్, నరసింహులు, దేవల కొండయ్య, భాష, మహిళా నాయకురాలు షేక్ సుభాని, ప్రమీల, పర్వీన్, బుజ్జి, సాహిన, సురేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కోటంరెడ్డికి గజమాలతో సన్మానం



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త– వైద్యం :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి నివాసానికి అభిమానులు, నేతలు క్యూ కట్టారు. నగర నియోజకవర్గానికి చెందిన నేతలు, కార్యకర్తలతో, జిల్లాలో ఉన్న ఆయన అభిమానులు ఇంటికి చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గజమాలతో సత్కరించారు. నగర నియోజకవర్గంలో కార్యకర్తలకి ఎల్లవేళలా అండగా ఉంటున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి ఈ ఏడాది అంతా మంచే జరగాలని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యుత్తమ పదవి అయన్నీ వరించాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. అనంతరం కోటంరెడ్డి అభిమానులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. మీరందరూ అందించిన సహాయ సహకారాలతోనే రాజకీయాల్లో రాణిస్తున్నానని, ఎల్లవేళలా మీ సహకారం ఉండాలని కోరారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా తనకు ఫోన్ చేయాలని, అందరికి అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. మరో మూడు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని సూచించారు.

## నూతన సంవత్సర సంబరాలు



**సీతారామపురం జనవరి 1 ప్రభాతవార్త :** రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పిసి అల్లూరు రాజు ఇంటి వద్ద నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరిగాయి. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వైసిపి శ్రేణులు అభిమానులు పూలమాలలు, శాలువాలతో ఆయనను అభిమానులు ఘనంగా సత్కరించారు. ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అల్లూరు రాజు మాట్లాడుతు కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ప్రోత్సాహం సహకారంతో రానున్న ఎన్నికలలో వైసిపి విజయం సాధించి దేశంలోని మన రాష్ట్రాన్ని అగ్రగామిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుపుతారని అన్నారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాలలో సుఖసంతోషాలు, తీసుకోనిరావాలని ఆయన కాంక్షించారు. అనంతరం నూతనంగా ఎంపికైన జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దుకృష్ణమరాజును మండల వైసిపి యూత్ అధ్యక్షులు కనమర్లపూడి పవన్‌కుమార్‌లను అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరపతయ్య, మండల కో ఆప్షన్ మెంబర్, పెద్దపులి ఖాదర్‌వలి, వైసిపినాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వెంకటాచలంలో ఘనంగా నూతన ఏడాది వేడుకులు



**వెంకటాచలం జనవరి 1 ప్రభాతవార్త :** వెంకటాచలం మండలంలో అన్ని గ్రామ పంచాయతీలో నూతన సంవత్సర వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి యువత కేక్ కట్ చేసి శుబాంక్షాలు తెలుపుకున్నారు. నిడిగుంటపాళెంలో భాజపా మండల అధ్యక్షులు కుంచె శ్రీనివాసులు యాదవ్ మండలంలోని భాజపా కార్యకర్తలు శ్రీనివాసులు యాదవ్‌కు పుష్ప గుచ్ఛాలు, పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు.

## ఒంటి కాలిపై నిలబడి నిరసనలు వ్యక్తం చేసిన మున్సిపల్ కార్మికులు

**కావలి, జనవరి 1 ప్రభాతవార్త :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు సోమవారం ఒంటి కాలిపై నిలబడి నిరసన నినాదాలు చేశారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. గత్యంతరం లేని పరిస్థితులలో సమ్మె చేయాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే సమ్మెకు కారణమన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నేతలు తురక శీనయ్య, బి.మహేష్, యం.పోలయ్య, ఒంగోలు రమేష్, మల్లికార్జున, కె.బాబు, రాంబాబు, మహిళా నాయకులు రాజేశ్వరి, పి.అనిత, భాగ్యలక్ష్మి, అనూరాధ, శైలమ్మ, నారాయణమ్మ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**అనుమసముద్రంపేట, జనవరి1, ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం 2024నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ పి.లక్ష్మీనర్శింహం కు ఇతర ఉద్యోగ సిబ్బంది నూతన సంవత్సరం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసిల్దార్ కేక్ కట్‌చేసి సిబ్బందికి పంచిపెట్టారు. ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఈనూతన సంవత్సరం లో అందరికి మంచి జరిగి అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సతీష్‌కుమార్, ఆర్ఐ రవితేజ, మండల సర్వేయర్ ఆజీజ్, సీనియర్ సహాయకులు పెంచలయ్య, విఆర్ఒలు , విఆర్ఎలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామికి విశేష పూజలు

**వింజమూరు ,జనవరి1, ప్రభాతవార్త :** వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవెంకటేశ్వరస్వామికి ధనుర్మాస ఉత్సవంలో భాగంగా స్వామివారిని వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో అలంకరించారు. నూతన సంవత్సరం కావడంతో భక్తులు అధికసంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి, గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ధర్మకర్తలు కాసా రాఘవరెడ్డి, రవీంద్రరెడ్డిలు పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో అర్చకులు కుమారస్వామి, తిరుమలాచార్యులు పూజలు నిర్వహించారు.



## పేదలకు దుప్పట్లు పంపిణీ



**వింజమూరు, జనవరి1, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని అశోక్‌నగర్‌కాలనీలో ని పేదలకు చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మాశిలామణి నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లెల తిరుమలేశ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. వెనుకబడిన వర్గాల వారికి ఏదైనా సమస్య ఏర్పడితే ఐకమత్యంతో ఎదుర్కోవాలన్నారు. మహాజన సోషలిస్ట్‌పార్టీ జిల్లా నాయకులు అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గంలో దాదాపు 35సంవత్సరాల నుండి ధనిక, పేద అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సేవలందిస్తూ తనవంతు కృషి చేస్తూ, ఎస్సీ, ఎస్టీ, బిసి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి డాక్టర్ మాశిలామణి అని కొనియాడారు. మాశిలామణి చేస్తున్న సేవలకు ఎమ్మార్పీఎస్ , ఎంఎస్‌పి తోడుంటుందన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా మంద కృష్ణమాదిగ నాయకత్వంలో అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు మందా సుజాత, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు గోచిపాతల ఆనంద్ మాదిగ, నాయకులు గంగపట్ల వెంగళరావ్, చెంచుల రాకేష్, మల్లెల రాజశేఖర్, జి.రవీంద్ర, జి.సురేష్, జి.పెంచలరావ్, కాలనీవాసులు కె.ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## యర్రంరెడ్డి ఇంటి వద్ద అభిమానుల కోలహాలం

**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలం వైసిపి నాయకులు, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ ఛైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ఇంట నాయకులు, కార్యకర్తలతో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని అంటాయి. అభిమానులు, నాయకులు, ఆయనను శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు కష్టపడి మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, మరోసారి ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## టిడిపి నేత శానం హరిని పరామర్శించిన మాలేపాటి

**కావలి, జనవరి 1 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న 18వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ శానం హరిని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. సోమవారం ఆయన టిడిపి నేతలతో వైద్యశాలకు వెళ్లారు. శానం హరిని పరామర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ రామస్వామిని మాలేపాటి కోరారు. ఆయన వెంట టిడిపి నేత మన్నవ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**వరికుంటపాడు, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా మండలంలో చిన్న పెద్ద అనే భేదం లేకుండా వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున కేకు ను కట్ చేసి, సిబ్బందికి అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకొని వేడుకలు నిర్వహించారు. అలాగే విఆర్‌ఓలు తహశీల్దార్ కు స్వీట్లు అందజేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి కి సిబ్బంది స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు తన కార్యాలయ సిబ్బంది తో కలిసి తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున, ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి లను దుశ్శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల విద్యావనరుల కేంద్రం లో మండల విద్యాశాఖాధికారి షేక్ షావుద్దీన్ ను ఎపిటిఎఫ్ మండల శాఖ, యూటిఎఫ్ మండల శాఖ కమీటి సభ్యులు ఘనంగా సన్మానించి, ఎంఈఓ తో కేకు ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలానికి సంబందించిన వైకాపా నేతలు, మండల అధికారులు దుత్తలూరులోని పార్టీ కార్యాలయం కు తరలివెళ్ళి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కి బోకెలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల తెలుగుదేశం పార్టీ నేతలు మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు ను పూలమాలలు, బోకెలు, స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మరియు మండలంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఇంటిలో కేకు ను కట్ చేస్తూ తమ సంతోసాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానంలో సోమవారం నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీనివాసులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరు మండలం సోమవారం నూతన సంవత్సర సందర్భంగా అన్ని ప్రాంతాల్లో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రధాన చర్చిలు, దేవాలయాల్ని విద్యుత్తు దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. కోవూరులోని ప్రధాన చర్చి అయిన శారాబిలాక్ సెంటినరీ మెమోరియల్ చర్చిలో సంఘకాపరి రాజేష్ ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మండలంలోని పలు చర్చిల్లో పేదలకు కానుకల్ని అందచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలు అందర్నీ అలరింపచేశాయి.

## మేకపాటిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నిల్లిపోగు ప్రసాద్



**ఉదయగిరి, జనవరి1, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరి నుండి మండల వైసీపీ కన్వీనర్ సీఎం ఓబుల్‌రెడ్డి, ఏపిఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నిల్లిపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో దుత్తలూరులోని క్యాంపు కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు నేతన సంవత్సర శుభాకంక్షలు తెలియజేసి శాలువాతో తక్కరించారు. ఈ సందర్భంగా ఏపి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నల్లిపోగు ప్రసాద్ మాట్లాడుతూ దళితులపై దాడులు చేసిన వారిని చట్టపక్రారం కఠినంగా శిక్షించాలని, వారు ఎంతటివారైనా ఉపేక్షించకూడదని మేకపాది దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. ఉదయగిరి మండలంలోని రాజకీయ విషయాపై రాబోయేరోజుల్లో వైయస్సార్‌సీపి గెలుపు మీద ప్రణాళికలు గూర్చి ఆయనతో చర్చించినట్లు ఉదయగిరి మండల కన్వీనర్ సీఎం ఓబుల్‌రెడ్డి ఆయన దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. ఇదే కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎల్.అశోక్‌కుమార్, ఎల్.ప్రకాష్, కె.కిషోర్, ఆర్.రోశయ్య, ఆర్.కరుణ తదితరులు పాల్గొన్నారు.

## 2024లో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం



**ఉదయగిరి, జనవరి1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని ఆయన తెలిపారు. 2024లో సరికొత్త మార్పులు చోటు చేసుకుంటు న్నాయని, ఇందిరమ్మ రాజ్యం కోసం ఆంధ్ర ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలన అంటే సుపరిపాలనకు నిలువెత్తు నిదర్శనమని, ఎక్కడ కాంగ్రెస్ పార్టీ ఉంటుందో అక్కడి ప్రజలు సుఖస ంతోషాలతో జీవించడం జరుగుతుందని ఆమె గుర్తుచేశారు. గత కాంగ్రెస్‌పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎలాంటి సంక్షేమ అభివృద్ధి పరిస్థితులు కలిగి ఉందో ప్రజలకు తెలుసునని తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలుఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని ఇది శుభసూచకమని అతి కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని కలిగి ఉంటుందని తెలిపారు .దేశప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీని చూడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఆయన పాలనలోనే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మేకపాటి వ్యవసాయ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు



**ఉదయగిరి, జనవరి1, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని శ్రీమేక పాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశా లలో నూతన సంవత్సర వేడుకలను అట్టహాసంగా జరుపు కున్నారు. శ్రీ మేకపాటి గౌత ౯మ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో జరుపుకున్న నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్న ఈ కార్యక్రమంలో విద్యార్ధినీ విద్యార్థులు అట్టహాసంగా కేక్‌లు కట్‌చేసుకుని కోలాహలంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టి.గోపికృష్ణ విద్యార్ధులందరికీ నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024వ సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త ఉత్సాహాలను నింపాలని, అందరూ అభివృద్ధిలోకి రావాలని విద్యార్ధులు చదువులో ముందంజలో ఉండి దేశాభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు సంబంధించిన అన్ని విభాగాధిపతులు, భోదన సిబ్బంది, సహ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఆత్మకూరు, జనవరి1, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అందరూ ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానికంగా ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయం, తిరునాలతిప్ప ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. పలువురు యువకులు ఆదివారం రాత్రి12గంటలు దాటిన తర్వాత నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌ను కట్‌చేసి స్నేహితులు, బంధువర్గాలతో తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన తిక్కవరం నాయకులు



**మర్రిపాడు ,జనవరి1, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో మేకపాటి స్వగృహంలో ఎమ్మెల్యే విక్రమ్ ొడ్డిని మర్రిపాడు మండలంతోపాటు నియోజకవర్గ పరిధి లోని పలువురు నాయకులు, అధికారులు కలసి శుభాకా ంక్షలు తెలిపారు. మర్రిపాడు మండలంలోని తిక్కవరంకు చెందిన జిల్లా వైసిపి సేవాదళ్ జాయిం ట్‌సెక్రటరీ , వైసిపి మండల యువజన అధ్యక్షుడు చంద్రా నారాయణస్వామి ఆధ్వర్యంలో ఆ గ్రామ వైసిపి నాయకులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు స్వీట్లు, పండ్లు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో తిక్కవరం బూత్‌కమిటీ నాయకులు గంగినేని విజయ్‌కుమార్, సచివాలయ కన్వీనర్ బోయపాటి నాగేశ్వరరావ్ పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రభాకర్‌నాయుడుని సత్కరించిన స్వచ్ఛంద సంస్థల బాధ్యులు



**కావలి రూరల్, జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా సోమ వారం కావలి పట్టణంలోని పిఎస్ఆర్ ఛారి టబుల్ ట్రస్ట్ క్లినిక్‌లో ప్రముఖ వైద్యులు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుని స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఘనంగా సత్కరి ంచా రు. వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షుడు ఎస్.కె.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో డాక్టర్ నాయుడుని దుశ్శా లువాలు, పూలమాలలతో సత్కరించి స్వీట్స్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ ఫౌండేషన్ యం.వి.ప్రసాదరావు, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ, లోక్‌సత్తా యం.మాలకొండారెడ్డి, విశ్రాంత తహశీల్దార్ మొగల్ సిరాజ్‌బేగ్, ఆపద్బాందవా సేవా ట్రస్ట్ మధుసూదనరావు, గుడ్‌మెన్ అధ్యక్షులు సోమిశెట్టి బ్రహ్మయ్య, టైంటూ హెల్ప్ ఎన్.రమేష్, విజయభారత్ ట్రస్ట్ కిరణ్‌కుమార్, వనజ, అభినవ ఘంటసాల రామచంద్రయ్య, నాగమణి, వైద్యశాల పిఆర్వో అక్కిలిగుంట ఆనంద్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బుచ్చి ఛైర్‌పర్సన్ దంపతులకు ఘన సన్మానం

**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మోర్ల మురళీ దంపతులను అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ దంపతులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో ప్రజలందరికి మంచి జరగాలని, అద్భుత విజయాలు సాధించాలని వారు కోరారు. అలాగే కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని కూడా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమీషనర్, మున్సి ఫల్ సిబ్బంది కలసి మున్సి పాల్టీలో సీనియర్ కార్మికులకు ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో మున్సి పల్ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన్న నూతన సంవత్సర సంబరాలు



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** 2024 నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని అంటా యి. బుచ్చిరెడ్డి పాళెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏడి శ్రీనివాసులును,ఏఇ సురేష్‌ని, దామరమడుగు ఏఇ దొరసానమ్మను, సంగం ఏఇ శ్రీనివాసులు, సబ్ ఇంజనీరు హరి,పలువురు ఇంజనీర్లును విద్యుశాఖ సిబ్బంది ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏడి శ్రీనివాసులు మాట్లాడుతు 2023లో తమ శాఖ పరిధిలో మంచి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నేతృత్వంలో బుచ్చిరెడ్డిపాళెంకి 132 కెవి ఇహెచ్‌డి సబ్‌స్టేషన్ మంజూరు కావడం జరిగిందని అలాగే తుఫాన్ సమయంలో కూడా సిబ్బంది అద్భుతంగా పనిచేశారని ఆయన అభి నందించారు.ఈ సందర్భంగా ఏడి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో బుచ్చి,సంగం,బుచ్చిరూరల్ ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ ముగ్గుల పోటీలు



**కావలి రూరల్, జనవరి 1 ప్రభాతవార్త** కావలి-జమ్ములపాళెం మధ్య హ్యాపి హోమ్ అపార్ట్‌మెంట్ వెనుక వున్న శ్రీ సాయిస్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో సోమవారం కళాశాల కరస్పాండెంట్ గోసల గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ ముగ్గుల పోటీలలో కావలి, జమ్ములపాళెం గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అందరిని ఆకర్షించే విధంగా రంగురంగుల రంగవల్లులు వేశారు. ఈ పోటీలకు కావలి పట్టణానికి చెందిన హేమంతి, ముఖ్యఅతిధులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.ఈ పోటీలలో మొదటి బహుమతి అనూజ, ద్వితీయ బహుమతి సునీత, తృతీయ బహుమతి రజనీలు కైవసం చేసుకున్నారు. వీరందరికి నగదు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాల్గొన్న వారందరిని కళాశాల కరస్పాండెంట్ గోసల దశరధరామిరెడ్డి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిధులు డాక్టర్ నరసారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ మహిళలకు ప్రోత్సాహకరంగా వుండేందుకు ముగ్గుల పోటీలు శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ వారు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగవకాశాలు ఎక్కువుగా వున్నాయన్నారు. నర్సింగ్ కళాశాలను స్థాపించి ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తున్న కళాశాల కరస్పాండెంట్ గోసల దశరధరామిరెడ్డికి అందరూ అండగా వుండాలని కోరారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకోవాలని కోరారు. ఇటీవల జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సేవలు అందించిన శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో చేవూరి సుబ్బారెడ్డి, హేమంత్, భాస్కరరెడ్డి, మల్లికార్జున, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తలమంచి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు



**తోటపల్లిగూడూరు, జనవరి 1, ప్రభాతవార్త** మండలంలోని కోవెవరపాలెం గ్రామంలో సోమవారం 2024 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా వైకాపా అధికార ప్రతినిధి, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు, సచి వాలయ కన్వీనర్, స్థానిక సర్పంచ్ తలమంచి సురేంద్రబాబు స్వగృహంలో ఆత్మీయులు, వైకాపా నేతలు, గ్రామస్తుల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తలమంచిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అదే విధంగా రాష్ట్ర వ్యవసాయశాఖకే వన్య తెచ్చిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని దైవాన్ని వేడుకున్నారు.మండల నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల నిరసనకు సంఘీభావం తెలిపిన ఎపిటిఎఫ్



**వరికుంటపాడు,జనవరి 1,ప్రభాతవార్త :** గౌరవ వేతనం వద్దు,కనీస వేతనమే ముద్దు అంటూ 20 వ రోజు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న నిరసన కార్యాక్రమానికి ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేతలు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి యం.జిలానిభాష మాట్లాడుతూ తమకు జీవనాధారం మెరుగు కోసం న్యాయమైన డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా గత 20 రోజులుగా అంగన్‌వాడీ సిబ్బంది నిరసనలు తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని,వెంటనే ప్రభుత్వం అంగన్‌వాడీ యూనియన్‌తో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు రజి యా, విజయలక్ష్మి,ఎపిటిఎఫ్ జిల్లాకార్యదర్శి డి.మాల్యాద్రి,మండల కమీటిసభ్యులుషేక్ ఖాజామొహి ద్దిన్,ఎ.మాల్యాద్రి,పి.మాల్యాద్రి,యం.తిరుపతయ్య,పి.లాజర్,ఎల్ చలపతి,కె.మురళి కృష్ణ,వి.వెంకటేశ్వ ర్లు,కె.నాగేశ్వరరావు,ఎన్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




**వరికుంటపాడు,జనవరి 1,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యలంలో మండల విద్యాశాఖాధికారి షేక్ ఫావుద్దిన్ ను,తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున,ఎంపిడిఓ చేవూరి.శ్రీదేవి లను ఘనంగా సన్మానించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వరికుంటపాడు మండల శాఖ క్యాలెండర్ ను తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున సోమవారం ఆవిష్కరించారు.నూతన సంవత్సరం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున ను ఎపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎపిటిఎఫ్ 2024 క్యాలెండర్ ను తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున ఆవిష్కరించారు.అలాగే ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎపిటిఎఫ్ నేతలు ఆమె చేతుల మీదుగా ఎపిటిఎఫ్ డైరి ఆవిష్కరింపజేశారు.ఈ కార్యక్రమములో ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.మాల్యాద్రి, మండల కమీటి సభ్యులు ఎం.నరసయ్య,షేక్ ఖాజా మొహిద్దిన్,ఎ.మాల్యాద్రి,పి.మాల్యాద్రి,యం.తిరుపతయ్య,పి.లాజర్,ఎల్ చలపతి,సిహెచ్ సుబ్బా రావు,కె.మురళికృష్ణ,వి.వెంకటేశ్వర్లు,కె.నాగేశ్వరరావు,ఎన్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రా మధు కు శుభాకాంక్షలు వెల్లువ



**వరికుంటపాడు,జనవరి 1,ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నేతలు ఆధ్వర్యంలో మండల కన్వీనర్ చంద్రా మధు సూధన్‌రావును పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి,బొకెలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం చంద్రా మధుసూధన్‌రావు నివాసంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాతపూడి లాభాన్,మాజీ ఎంపిటిసి సభ్యుడు నందిపాటి ఆరోన్ ,క్రిస్టియన్ నాయకులు చేవూరి సుకుమార్ లు ఆయనను కలిసి అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మండల బిసి సెల్ అధ్యక్షుడు మానం కొండలరావు ఆధ్వర్యంలో బిసి సెల్ నేతలు తెల్లగొర్ల వెంకటయ్య, ఎన్.బాల వెంగయ్య, చంద్రా మధు ను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మండలంలోని 24 పంచాయతీలకు సంబందించిన తెలుగుదేశం పార్టీ నేతలు,అభిమానులు,కార్యకర్తలు తరలి వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.టిడిపి నేతల్లో నూతన ఉత్తేజం కనిపించింది.రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ చంద్రా మధుసూధన్‌రావు కోరారు.

## మాలేపాటిని ఘనంగా సత్కరించిన ఎంఎస్ గౌడ్



**కావలి రూరల్, జనవరి 1 ప్రభాతవార్త** కావలి రూరల్ మండల గౌడ సంఘం యువనేత, గౌడ సంఘం నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు ఎంఎస్ గౌడ్ నూతన సంవత్సరం సందర్భంగా కావలి టిడిపి కార్యాలయంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని కలిసి పూలబొకె అందజేసి దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాలేపాటి కూడా గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు.

## ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన బోగోలు మండల నేతలు




**బిట్రగుంట, జనవరి 1 ప్రభాతవార్త** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో సోమవారం బోగోలు మండల నేతలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుతో పాటు జెడ్పీటీసీ మద్దిబో యిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, మండల ద్వితీయ శ్రేణి నాయకులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ మున్సిపల్‌కార్మికుల ఆందోళణకు జనసేన మద్దతు




**నెల్లూరు,జనవరి1 ప్రభాతవార్త-విద్య** తమ న్యాయపరైమన డిమాండ్స్‌ను తక్షణం అమలు చేయ్యాలని కోరుతూ కాంట్రాక్ట్ మున్సిపల్ కార్మికులు చేపడుతున్న ఆందోళనలకు జనసేన పార్టీ వారి మద్దతును ప్రకటించింది. సోమవారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో కార్మికులు చేపట్టిన నిరసనల్లో జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ ముఖ్యఅతిదిగా పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కార్మికులు వారి న్యాయమైన డిమాండ్స్ సాధనకోసం డిసెంబరు 26నుండి శాంతి యుతంగా నిరసనలు తెలుపుతుంటే అటువంటి వారికి అధికారులు నోటీసులు జారీ చేయటం విచారకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చినహామీలను అధికారంలోని రాగానే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించటం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ప్రజల భాగోగులు చూడాల్సిన ప్రభుత్వం వారిని మరింత ఇబ్బందులకు గురి చేయటం శోచనీయమన్నారు. గత నెలలో తుఫాను దాడికి భారీ వర్షాలు పడిన సందర్భంలోకూడా మున్సిపల్ కార్మికులు నడుములోతు నీటిలో దిగి సేవలు అందించారని గుర్తుచేశారు. రోడ్డు మీద నీరు నిలవకుండా డ్రెయినేజీలను పూర్తిస్థాయిలో శు భ్రం చేసి నగరానికి వర్షనీటి నుండి విముక్తి కల్పించారన్ని వారి సేవలను గుర్తించకపోగా వారికి మరింత ఇబ్బందులకు గురి చేయటం దారుణమన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వైకాపా ఎమ్మెల్యేలు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, ప్రస్తుతం ఆ ఊసు కూడా ఎత్తటం లేదన్నారు. కాగా శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న వారికి నోటీసులు ఇవ్వటం సరైన పద్దతి కాదన్నారు. కార్మికుల డిమాండ్స్ పరిష్కారం అయ్యే వరకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు కత్తి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, మస్తాన్‌బీ జనసేన నాయకులు ప్రశాంత్, సుధీర్,సుధామాధవ్,తదితరులు పాల్గొన్నారు.

## జయభారత్‌లో వాస్క్యులర్ సేవలు



**నెల్లూరు జనవరి 1, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని జయభారత్ ఆసుపత్రి నందు వాస్క్యులర్ శస్త్రచికిత్స విభాగం ఏర్పాటు చేసి రోగులకు సేవలందిస్తున్నామని ఆ విభాగ సర్జన్ డాక్టర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆ ఆసుపత్రిలో సర్జరీ రోగులతో కలిసి జరిగిన విలేఖరుల సమావేశంలో సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. చెన్నై నుండి వచ్చి ప్రతి శని, ఆదివారాల్లో జయభారత్ ఆసుపత్రిలో ఓపీతోపాటు, ఆపరేషన్లు చేస్తున్నామని తెలిపారు. డయాలసిస్ రోగులకు, ఫిస్టులా ఆపరేషన్ చేయడానికి నరాలు దొంక్కపోయినప్పటికీ, అలాగే పలుసార్లు ఆపరేషన్లు చేసి ఫెయిల్ అయినవారికి ప్రత్యేక పద్ధతిలో చికిత్స అందిస్తున్నామన్నారు. గతంలో చెన్నై, హైదరాబాదుకు వెళ్ళి రోగులు వాస్క్యులర్ సర్జరీలు చేయించుకునేవారన్నారు. ఇప్పుడు జయభారత్‌లో అలాంటి సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 45మందికి ఆపరేషన్లు చేశామన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆ ఆసుపత్రి జనరల్ మేనేజర్ గురుప్రసాద్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, దయాలసిస్ టెక్నీషియన్ వాణి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు

**బిట్రగుంట, జనవరి 1 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అనాథాశ్రయంలో సోమవారం కావలి స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైంటు హెల్ప్ అధ్యక్షులు రమేష్ బృందంతో పాటు రత్నమ్మ ట్రస్ట్ ప్రతినిధి యం.వి.ప్రసాదరావు, ప్రియదర్శిని మహిళా మండలి ఖాదర్‌బీ, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామా మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు సర్కిల్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన టీవీ శ్రీనివాసరావు కేక్ కట్ చేసి ఎస్సైలకు , పోలీసులకు సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు సీఐను, ఎస్సైను కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ హేమలత, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు రంగనాథ్ గౌడ్, వీరేంద్రబాబు, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ నాయుడుని సత్కరించిన మాలేపాటి



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, టిడిపి సీనియర్ నేత, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుని సోమవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి సీనియర్ నేత, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడులు దుశ్శాలువాలతో, పూలమాలలతో, పూలబొకెలతో ఘనంగా సత్కరించారు. నాయుడు వైద్యశాలకు వెళ్లి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోనిమండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతిని, ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ ఏఈ పరమేశ్వరలింగం, కార్యాలయ అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ,సీనియర్ అసిస్టెంట్ ముజీబ్, పంచాయతీ కార్యదర్శులు కృష్ణమూర్తి, శివకుమార్, అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, కరుణ, హేమలత, ప్రసాద్‌రావు, రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్,తదితరులు ఉన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలకమని, ఈ దశలో విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మన్‌మోహన్‌రెడ్డి , విజిత దంపతులు తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు 60 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. పట్టుదల పడితే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థినులు నిరూపించాలన్నారు. ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన ఇస్తున్నారని, వాటిని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఇప్పటికే జిల్లా స్థాయిలో ర్యాంకులు వచ్చాయని, రానున్న విద్యా సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. అనంతరం పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## కిటకిటలాడిన అబ్దుల్ అజీజ్ నివాసం



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త- వైద్యం** నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నివాసం అభిమానులు, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో కిటకిటలాడింది. సోమవారం జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు నగరంలోని హరినాథపురంలో ఉన్న ఆయన నివాసానికి చేరుకుని అబ్దుల్ అజీజ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## కలిసి కేక్ కట్ చేసిన నారాయణ



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త- వైద్యం** నూతన ఏడాదిని పురష్కరించుకుని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం చిన్నారులతో కలిసి కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగూరు నారాయణ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. నగరం 4,47 డివిజన్లలో నూతన సంవత్సరం వేడుకల్లో మాజీ మంత్రి నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జీ నారాయణ కుటుంబ సమేతంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక చిన్నారులతో కలిసి పొంగూరు నారాయణ, ఆయన సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధూర, శరణీలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కొద్దిసేపు చిన్నారులతో వారు సరదాగా గడిపారు. కొత్త సంవత్సరం చిన్నారుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికి మంచి జరగాలని, అష్టేశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని పొంగూరు నారాయణ కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

## మేకపాటికి వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు



**దుత్తలూరు, జనవరి1, ప్రభాతవార్త** దుత్తలూరు మండలంలోని జెఎస్ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియ జేయ దానికి నియోజకవర్గ నలుమూలల నుండి వైయస్సార్‌సీపీ నాయకు లు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.స్వీట్లు పంచిపెట్టుకుని ఆయనతో సెల్ఫీలు దిగుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.దుత్తలూరు మండల వైసీపీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవ్‌రెడ్డి తన కుటుంబంతో కలిసి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దొంతిరెడ్డి వాసుదేవ్‌రెడ్డి కుటుంబానికి,పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలపడానికి వరికుంట పాడు మండలం నుండి ఎంపిడివో సిహెచ్ శ్రీదేవి,ఎమ్ ఆర్‌వో ఎన్.మల్లికార్జున,ఉదయగిరి క్లస్టర్ సిడిపివో పచ్చవ లావణ్య , అధికారులు, రాజకీయ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జయ సిం హారెడ్డి, షేక్.ఆలీ,సుబ్బారెడ్డి,అక్కి భాస్కర్‌రెడ్డి,గంగాధర్,అంకినపల్లి అన్నంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## డీబీసీడబ్ల్యూఓ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**నెల్లూరు టౌన్, జనవరి 1, ప్రభాత వార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రం నెల్లూరు నగరంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం నందు సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, జిల్లా కార్యాలయ సిబ్బంది, జిల్లా అధికారి వై. వెంకటయ్యను కార్యాలయంలో కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ వార్షిక క్యాలెండర్‌ను వెంకటయ్య లాంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటయ్య కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు సంతరించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, ఆంధ్రప్రదేశ్ బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏ.నరసింహం, కార్యదర్శి ఏ.సాల్మన్, రాజప్రియ, గౌరవ అధ్యక్షులు టి.నరసింహులు, కావలి అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సుధాకర్ అసోసియేట్ అధ్యక్షులు రవికుమార్, ట్రెజరర్ శివకుమార్, ఆర్గనైజర్ సెక్రటరీ వెంకటరావు, ఉపాధ్యక్షులు అశోక్‌కుమార్, శ్రీకాంత్ బాసూ సాహెబ్, సంయుక్త కార్యదర్శులు సురేష్‌బాబు, చలపతిరావు, బండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. గత సంవత్సరంలో అన్ని కార్యక్రమాలు సజావుగా కొనసాగించామని, ఈ సంవత్సరంలో కూడా వందశాతం పదో తరగతిలో ఫలితాలు సాధించాలని, ఆ దిశ వైపు వసతి గృహ సంక్షేమ అధికారులు కృషి చేయాలని వెంకటయ్య కోరారు. డిపార్టుమెంటు లక్ష్యాలు దృష్టిలో ఉంచుకొని పని చేయాలని ఆయన అన్నారు.

## మంత్రి కాకాణి శుభాకాంక్షలు తెలిపిన రాచాల



**వెంకటాచలం జనవరి 1 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని హైదారాబాద్‌లోని అయన నివాసంలో వెంకటాచలం మండలంలోని బురాన్‌పురు గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి సభ్యులు వైసిపి నాయకులు రాచాల రవికుమార్ యాదవ్ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి పుష్ప గుచ్చాం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జొన్నవాడలో వేలమందికి ప్రసాద వితరణ



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో నూతన సంవత్సరం పురస్కరించుకొని నెల్లూరుకి చెందిన దివంగత అచ్చుత్ సుబ్రమణ్యం కుమారుడు అచ్యుత్ శివ మణికంత మరియు అనుమాలశెట్టి నారాయణరావు, చీదెళ్ల సుబ్రమణ్యం కుటుంబసభ్యులు వేలమందికి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్బంగా అచ్యుత్ శివ మణికంత,రమేష్ మాట్లాడుతు గత 40 సంవత్సరాల నుండి జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నిధిలో ప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆనవాయితీ ఇలాగే కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అనుమాలశెట్టి మోహన్‌రావు, అనుమాల శెట్టి కిషోర్, అనుమాలశెట్టి కిరణ్, కందుకూరు రమేష్‌బాబు, అచ్యుత్ వెంకట రఘునాద్, తదితరులు పాల్గొన్నారు.

## చెంచులక్ష్మీపురంలో అయోధ్య అక్షింతలు పంపిణీ



**బిట్రగుంట, జనవరి 1 ప్రభాతవార్త** బోగోలు మండలం చెంచులక్ష్మీపురం గ్రామంలో సోమవారం అయోధ్య అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని జనసంపర్క్ అభియాన్ కార్యకర్తలు నిర్వహించారు. అభియాన్ ప్రముఖ్ కడియాల వెంకయ్య ఆధ్వర్యంలో శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్రంలో ఈ నెల 22వ తేదిన శ్రీరామ జన్మభూమి భవ్య మందిరం ప్రాణప్రతిష్ట సందర్బంగా భవ్య రామ మందిర చిత్రపటం, అక్షింతలు ప్రతి ఇంటికి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు పంచాయతీ ఉపసర్పంచ్ మునగాల జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోలాట నృత్యం చేసిన అంగన్‌వాడీలు, హెల్పర్లు



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త** అంగన్‌వాడీల, హెల్పర్ల న్యాయమైన కోర్కెల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కావలి ఆర్డీవో కార్యాలయం ఎదురుగా నిరవధిక సమ్మె శిబిరంలో సోమవారం అంగన్‌వాడీలు, హెల్పర్లు కోలాట నృత్యాలు చేసి అందర్ని ఆకట్టుకున్నారు. అంగన్‌వాడీలు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె 21వ రోజుకు చేరింది. రిలేనిరాహారదీక్షలు 8వ రోజు కొనసాగింది. ఈ సందర్బంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, తాళ్ళూరు మాల్యాద్రి, నరహరిలు మాట్లాడారు. అంగన్‌వాడీ పోరాటంతో ప్రభుత్వం దిగిరాక తప్పదని హెచ్చరించారు. అంగన్‌వాడీల పోరాటం న్యాయబద్దమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అబద్దాలతో, నిర్బంధాలతో ముందుకు నడుస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం చేసే ప్రచారం ప్రజలు, కార్మికులు నమ్మరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రఘురావమ్మ, సుభాషిణి, రజిత, ఎస్.కె.ఆషా, కళావతి, వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

### జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నిధిలో ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యం నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నూతన సంవత్సరం పురస్కరించుకొని పెద్దఎత్తున భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం పాడిపంటలు సమృద్దిగా పండి రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని ఆయన కాంక్షించారు. ఆయన వెంట ఆలయ ఇఒ విరుపార్జుల గిరికృష్ణా తదితరులున్నారు.

## విఎస్‌యు కావలి జోన్ క్రికెట్ పోటీలు ప్రారంభం



**కావలి రూరల్, జనవరి 1 ప్రభాతవార్త** విక్రమ సింహపురి యూనివర్శిటీ కావలి జోన్ క్రికెట్ పోటీలను సోమవారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చిలకమూరి శ్రీనివాసరావు ప్రారంభించారు. కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, విక్రమ సింహపురి యూనివర్శిటీ కావలి కళాశాల జట్టు మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. మొదటి బ్యాటింగ్ చేసిన యూనివర్శిటీ కావలి జట్టు 173 పరుగులు చేయగా కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల జట్టు 63 పరుగులకే అలౌట్ అయింది. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని తెలిపారు. టోర్నమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి మాట్లాడుతూ క్రీడలు శరీర దారుద్యునికి ఎంతో ఉపయోపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చేవూరు మణికంత, ఫిజికల్ డైరెక్టర్ భాస్కరరావు, లక్ష్మీనారాయణ, ఏడుకొండలు, రమణయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కావలి జవహర్ భారతి కళాశాల జట్టు, విక్రమ సింహపురి యూనివర్శిటీ కావలి జట్ల మధ్య మంగళవారం ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## జగనన్న సురక్ష-2 పై ప్రత్యేక దృష్టి



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త** : కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో మంగళవారం జగనన్న సురక్ష-2 కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే చేపట్టడం జరిగిందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన చెర్లోపాలెం గ్రామ పంచాయతీలో ఈ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఈవోపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శితో ప్రత్యేకంగా సమీక్షించారు. ఇప్పటికే వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది, వారి వారి పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. ప్రజలు కూడా ఈ జగనన్న ఆరోగ్య సురక్షను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్లకు ఏయే రూములు ఏర్పాటు చేయాలి.. రిజిస్ట్రేషన్ కౌంటర్ ఎక్కడ పెట్టాలి.. మందులు ఎక్కడ పంపిణీ చేయాలి అనే విషయమై పలు సూచనలు ఇచ్చారు.

## ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని సత్కరించిన అధికారులు, ప్రముఖులు



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త** నూతన సంవత్సర వేడుకల్ని పురస్కరించుకొని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం పోలీస్ అధికారులు పూలమాలలతో, బొకెలతో సత్కరించి అభినందించారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావు, టు టౌన్ సిఐ సుధాకర్, ఉదయగిరి సిఐ గిరిబాబు, రూరల్ ఎస్ఐ సుమన్ తదితర పోలీసులు ఎమ్మెల్యేను దుశ్శాలువాలతో, పూలబొకెలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు, వ్యాపారస్తులు పోటీలు పడుతూఎమ్మెల్యేను సత్కరించారు. **బిపిఎస్ సెంటర్‌లో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే...** కావలి పట్టణం బిపిఎస్ సెంటర్‌లో సోమవారం తెల్లవారుజామున ఒంటి గంట సమీపంలో అభిమానుల కేరింతల మధ్య ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి భారీ కేక్‌ను కట్ చేశారు. ఆ ప్రాంతంలో వైసిపి నేతల, కార్యకర్తల కేకలతో, నినాదాలతో దద్దరిల్లింది. ఎమ్మెల్యేను భుజాల మీద మోస్తూ ఈలలు వేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## అమృత్‌భారత్ రైలుకు స్వాగతం పలికిన బీజేపీ నేతలు



**నెల్లూరు జనవరి 1, ప్రభాతవార్త-విద్య** దేశప్రధాని నరేంద్రమోదీ నూతనంగా ప్రారంభించిన అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం నెల్లూరు చేరుకున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా నగర ప్రధాన రైల్వేస్టేషనుకు చేరుకుని ఘనంగా స్వాగతం పలికారు. ఆ రైలుపై బీజేపీ నేతలు పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని 14 రైల్వేస్టేషన్లలో ఈ రైలు ఆగడం తెలుగువారికి ఎంతో సంతోషమన్నారు. సామాన్య, మద్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండడం, అతితక్కువ చార్జీలతో కూడిన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా మోడీ పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కే రాజేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి ఆంజనేయరెడ్డి, కోవూరు అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు, యాకసిరి ఫణిరాజు, గుత్తా అశోక్‌నాయుడు, కరణం సుభాషిని, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు



**నెల్లూరు జనవరి 1, ప్రభాతవార్త-వైద్యం** నూతన సంవత్సరం సందర్భంగా చింతారెడ్డిపాళెం మెడికల్ కాలేజీలో ఉన్న తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ నివాసంలో సోమవారం టీడీపీ శ్రేణులు, అభిమానులతో కిక్కిరిసిపోయారు. నారాయణ దంపతులను గజమాలలు, బొక్కేలు, మాలలు వేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2024వ ఏడాదిలోకి అడుగుపెడుతున్న ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు తమపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు, ఆధరణకు ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. మీ ప్రోత్సాహం, సహకారంతో రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి, రాష్ట్రంలోనే నగరాన్ని అగ్రగామిగా నిలుపుతానని ఆయన హామీ ఇచ్చాడు. కొత్త సంవత్సరంలో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలను తీసుకురావాలని నారాయణ ఆకాంక్షించాడు. టీడీపీ శ్రేణులు, ప్రజలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎపిసిసి హ్యూమన్‌రైట్స్ ఉపాధ్యక్షులుగా రమణయ్య



**అనంతసాగరం ,జనవరి1,ప్రభాతవార్త :** మండలంలోని పాతాళపలికి చెందిన కానగల రమణయ్యను ఎపిసిసి హ్యూమన్‌రైట్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జాతీయ అధ్యక్షుడు వరింధర్‌కుమార్ పూల్ , జా తీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ మద్దిలేటి, ఎపి రాష్ట్ర అధ్యక్షులు పిదు గు చంద్రయ్య లుఎన్నుకున్నారు. రమణయ్య మాట్లాడుతూ తనకు అప్ప గించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామనని, ఎన్నికకు సహకరించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది మధు, చంద్రయ్య, ఎపిసిసి హ్యూమన్ రైట్స్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అంబరాన్ని అంటిన సంబరాలు





**ఆత్మకూరు ,జనవరి1,ప్రభాతవార్త :** నూతనసంవత్సరాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి లోని తన నివాసంలోను, క్యాంప్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతోపాటు ప్రతి మండలం నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు భారీగా ఎమ్మెల్యే మేకపాటి నివాసానికి చేరుకొని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలసి కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. పోలీస్ శాఖ నుంచి ఆత్మకూరు, సంగం సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు వేణు, రవినాయక్‌ల ఆధ్వర్యంలో రెండు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, ఇరిగేషన్ శాఖ తరపున ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.వెంకటేశ్వరరావ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని డిఇలు, ఎఇలు , కార్యాల సిబ్బంది ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈనూతన సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంట ఇదే ఆనందం కొనసాగాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు.

## రెవెన్యూ ఆసోసియేషనర్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు అర్బన్,జనవరి1,ప్రభావార్త** 2024వ సంవత్సర జిల్లా రెవెన్యూ అసోసియేషన్ క్యాలెండర్,రాష్ట్ర రెవెన్యూ డైరీలు ఆవిష్కరణ,ఇన్చార్జీ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ చేతుల మీదుగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. కార్యక్రమానికి ఎపిఆర్ఎస్ఎ జిల్లా కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు అల్లంపాటి పెంచలరెడ్డి,డానియల్ పీటర్‌రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు మురళీ,సతీష్, నాగరాజు,ప్రదీప్,అనిల్,గోపికృష్ణ,రమాదేవి,లక్ష్మీ,బాలకోటమ్మ,మాధవరెడ్డి, హేమంత్,కృష్ణప్రసాద్,సూర్యనారాయణ సింగ్,బ్రహ్మయ్య,శ్రీనివాసులు,వెంకటరామిరెడ్డి,అలరీష్,వెంకటేశ్వర్లు,నరసారెడ్డిలు పాల్గొన్నారు.

## ఏపీ విఎస్‌ఓఏ ఆధ్వర్యంలో పీడీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నెల్లూరు అర్బన్,జనవరి1,ప్రభావార్త** 2024 నూతన సంవత్సరం సందర్భంగా కొత్తగా నియమించబడిన ఆంధ్రప్రదేశ్ విలేజ్ సెక్రెటేట్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు డిఎస్ డబ్ల్యూ ఎస్ ఇన్చార్జ్ ఆఫీసర్ డిఆర్డిఎ పిడి సాంబశివరావు రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఏపీ విఎస్ఓఏ సభ్యులను పిడి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మనోజ్ కృష్ణ,జనరల్ సెక్రటరీ జనార్ధన్,ట్రెజర్ లోకేష్,ఈసీ మెంబర్లు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులపై కక్ష సాధింపులు

### బెదింపులను నిరసిస్తూ నిరసన ర్యాలీ



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి1,ప్రభాతవార్త** కార్మికులను విధులలో తొలగిస్తామని నెల్లూరు నగర కమిషనర్ జారీ చేసిన నోటీసులను తగలబెట్టిన కార్మికులు బెదిరిపులను నిరసిస్తూ నిరసన కార్యక్రం చేశారు.కార్మికుల సమ్మెకు 7వ రోజు నిర్వహణలో భాగంగా సోమవారం నెల్లూరు సిటీ గాంధీ బొమ్మ సెంటర్లో స్వతంత్ర పార్క్ వద్ద నుండి నిరసన ర్యాలీని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.వైసీపీ మొండి వైఖరిని విడనాడాలని,ఇచ్చిన మాట అమలు చేయాలని,మున్సిపల్ కార్మికులదరినీ పర్మినెంట్ చేయాలని నినాదాలు చేశారు.మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం ఆరాచక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు.7రోజులు నుండి మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం సానుకూలంగా చర్చలు జరిపి సమ్మెను పరిష్కరించాల్సింది పోయి బెదరింపు,కక్ష సాధింపు నోటీసులు జారీ చేయడం హేయమైన చర్య అన్నారు.తక్షణమే ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.అశోక్,ఆర్.ఎం సునీల్,నాయకులు మునిమోహన్‌బాబు,కృష్ణ,బాలు శ్రీనివాసులు,మరియన్న,వెంకటయ్య,జయకుమార్ ,నాగేశ్వరరావు,మనోజ్,భాగ్యమ్మ,కొండమ్మ,కామాక్షమ్మ,సలోమి తదితరులు పాల్గొన్నారు.

## డిపిఒ సుష్మితారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఆనం



**సంగం జనవరి 1 ప్రభాతవార్త** డిపిఒ సుష్మితారెడ్డికి సంగం మండలం వెంగారెడ్డి గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి,పలువురు వైసిపి నాయకులు కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుష్మితారెడ్డి మాట్లాడుతు 2024లో ప్రజలందరికి మంచి జరగాలని ఆమె కాంక్షించారు. గతంలో సంగం మండలం ప్రజలతో వున్న అనుబందాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు.అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.